




దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 176 సోమవారం 30-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


# ఏప్రిల్ 1 నుంచి జనగణన

**2 దశల్లో నిర్వహణ.. తొలి దశలో ఇళ్లు, ఆస్తుల లెక్క.. రెండో దశలో జనాభా, కుల గణన**

**36 ప్రశ్నలతో సమాచార సేకరణ**

**రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సీఎస్ లకు సెన్సస్ కమిషనర్ లేఖ**



న్యూఢిల్లీ, జూన్ 29: దేశంలో జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. దీనిని రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలిదశలో ఇళ్ల జాబితా, వాటి స్థితి, ఆస్తులు, సౌకర్యాలు వంటి వివరాలను సేకరిస్తారు. మలి దశలో జనాభా లెక్కలతో పాటు వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులు, సంస్కృతి, సంప్రదాయాలు సహా ఇతర వివరాలను సేకరిస్తారు. తొలిదశ 2026, ఏప్రిల్ 1న ప్రారంభం కానుండగా, రెండో దశ 2027, ఫిబ్రవరి 1న మొదలవనుంది. తొలిదశకు ముందే సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్ల నియామకంతోపాటు వారికి పని కేటాయింపు ప్రక్రియ కూడా పూర్తి చేయనున్నారు.

ఈ మేరకు జన గణన విభాగం కమిషనర్, రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ పేర్కొన్నారు. ఆయా వివరాలతో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు లేఖ రాశారు. ఈ ప్రక్రియకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు సహకరించాలని కోరారు. జన గణనతోపాటే కుల గణను కూడా చేపట్టనున్నట్టు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో దానిని కూడా మలిదశలో చేపట్టనున్నారు. కాగా, దేశంలో జనగణన చేపట్టడం ఇది 16వ సారి అయితే, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చేపడుతున్న 8వ జనగణనగా మృత్యుంజయ్ కుమార్ పేర్కొన్నారు. మొత్తం ప్రక్రియను మొబైల్ అప్లికేషన్ ద్వారా డిజిటల్ విధానంలో చేపట్టనున్నారు. అదేవిధంగా ప్రజలకు స్వీయ గణన సదుపాయం కూడా అందుబాటులో ఉండనుంది. మొత్తం డేటాకు పటిష్ఠమైన భద్రత కల్పిస్తారు. ఇక, జన గణన, వ్యక్తిగత విషయాల్లో ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు, రేడియో, టీవీ, ట్రానిసిస్టర్ వంటి ప్రశ్నలు అడిగి వివరాలు సేకరించనున్నారు. తృణధాన్యాల వినియోగం, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం, వృథానీటి నిర్వహణ, వంటగది సదుపాయం, వంటకు వినియోగించే గ్యాస్ ఎల్పీజీనా, పీఎన్‌జీనా వంటి వాటి వివరాలను కూడా నమోదు చేస్తారు. ఇక, ఇళ్లకు సంబంధించిన వివరాల్లో ఇంటి గోడలు, గచ్చు, పైకప్పుల వివరాలు, వాటి పరిస్థితిని తెలుసుకుంటారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు?, ఇంటికి ఎన్ని గదులు ఉన్నాయి? వివాహిత జంటలు, కుటుంబ పెద్ద మహిళా? పురుషుడా? వంటి వివరాలను సేకరిస్తారు.

**సరిహద్దులకు తుదిగడువు**

రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పరిపాలనా సౌలభ్యం కోసం చేసే జిల్లాలు, తాలూకాలు, పోలీసు స్టేషన్ల సరిహద్దుల నిర్ణయాన్ని ఈ ఏడాది డిసెంబరు 31 నాటికి ముగించాలని మృత్యుంజయ్ కుమార్ సూచించారు. డిసెంబరు 31నాటికి ఉన్న సరిహద్దులను జన గణనకు ప్రామాణికంగా తీసుకుంటామని వివరించారు. గ్రామాలు, పట్టణాలను ఏకరీతి గణన బ్లాకులా విభజించనున్నట్టు తెలిపారు. ఒక్కొక్క బ్లాకుకు ఒక ఎన్యూమరేటర్‌ను నియమించనున్నట్టు పేర్కొన్నారు.

## మూడు నెలల్లో సీఎంగా డీకే శివకుమార్

**సొంత పార్టీ ఎమ్మెల్యే హుస్సేన్ వ్యాఖ్యలు**



**బెంగళూరు, జూన్ 29:** కర్ణాటకలో సీఎం మార్పు జరుగుతుందా? ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య స్థానంలో కాంగ్రెస్ అధిష్ఠానం ప్రస్తుత డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కూర్చొపెట్టే ఆలోచనలో ఉందా? అంటే అవుననే అంటున్నారు సొంత పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్! రామనగరలో ఇటీవల ఆయన మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2-3 నెలల్లో సీఎంగా సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందనేలా మాట్లాడారు. 'సమయం వచ్చినప్పుడు అధిష్ఠానం డీకే శివకుమార్‌కు అవకాశం ఇస్తుంది. అది ఈ ఏడాది జరిగే అవకాశం ఉంది' అని వ్యాఖ్యానించారు. 'సెప్టెంబరు తర్వాత రాష్ట్రంలో కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటాయని కొందరు నాయకులు మాట్లాడుతున్నారు. నేను డైరెక్టుగా చెబుతున్నా.. 2-3 నెలల్లో ఒక నిర్ణయం జరుగుతుంది' అని డీకేకు సన్నిహితుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ పేర్కొన్నారు.

## అమిత్‌షాను కలిసేందుకు
## రేవంత్ ప్రయత్నం.. విఫలం



**హైదరాబాద్/బేగంపేట:** నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించేందుకు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నించారు. అమిత్‌షాను కలిసి.. అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కోరతానని శనివారమే సీఎం ప్రకటించారు. ఆ మేరకే మెట్రో విస్తరణ, రీజనల్ రింగురోడ్డు నిర్మాణం, మూసీనది అభివృద్ధి తదితర ప్రాజెక్టులకు నిధులు, అనుమతులు కోరుతూ వినతిపత్రాలనూ రేవంత్ సిద్ధం చేసుకున్నారు. కానీ, ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు హైదరాబాద్‌కు వచ్చిన అమిత్‌షా.. హెలికాప్టర్‌లో నేరుగా నిజామాబాద్‌కు వెళ్లారు. హైదరాబాద్‌కు తిరిగి వ చ్చిన తర్వాత.. ఢిల్లీలో అత్యవసర పని ఉందంటూ ఇక్కడ కార్యక్రమాలను రద్దు చేసుకుని వెళ్లిపోయారు. దీంతో ఆయనను కలిసే అవకాశం సీఎంకు రాలేదు. అయితే అమిత్‌షా టైట్ షెడ్యూ ల్ వల్ల సీఎంను కలవడం కుదరలేదా? లేక సీఎంను కలిసే ఉద్దేశం లేనందునే హడావుడిగా వెళ్లిపోయారా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. ఇదిలా ఉండగా.. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న అమిత్‌షాకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు విశ్వేశ్వరరెడ్డి, డీకే అరుణ, ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులు స్వాగతం పలికారు. కాగా, అమిత్‌షా నిజామాబాద్ పర్యటన సందర్భంగా పలువురు వామపక్షాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

# ప్రశ్నను, జర్నలిజాన్ని బంధిస్తే...

- మహా న్యూస్ ఛానల్ పై దాడిని ప్రజాస్వామ్యం రాజ్యాంగం, ప్రశ్నించే గొంతులపై దాడి గానే భావించాల్సి ఉంటుంది
- "షేక్ బందగి, షోయబుల్ల ఖాన్, కాళోజి, దాశరధి లాంటి జర్నలిస్టులు, ప్రశ్నించే గొంతులు నడయాడిన నేల తెలంగాణా లో మీడియా సంస్థలపై ఆకతాయి, మూకల దాడులు సరికాదు, తెలంగాణ సంస్కృతికి ఈ విధానాలు తో సారూప్యత లేదు.నిజాలు చెప్పాలి,
- తెలంగాణా చరిత్ర అంతా ప్రశ్నించిన వారితో పరివ్యాప్తమైయున్నది అనేది తెలుసుకోవాలి
- అవసరం కోసం ప్రాంతీయ బేధాలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకో డానికి నువ్వు అనుకున్నంత వెర్రిపప్పలు కాదు తెలంగాణ జనం, గాలి నేల చెట్టు పుట్ట చేను చేమ వాగు వంక.."




**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జూన్ 29:**

" ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకాలం నాటి తెలంగాణ సమాజం పింక్ పార్టీ వెంబడి లేదు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా సుమారు ఏడు దశాబ్దాలు సాగిన పోరాటం లో ఆర్ యెస్ యు నుండి ఆర్ యెస్ యెస్ వరకు పరస్పర వ్యతిరేక భావాలు ఉన్నప్పటికీ కడుపులో కత్తులు పెట్టుకొని ఒకటయ్యారు. ఆ విదంగా వచ్చిన తెలంగాణలో అమరవీరుల రక్తపు తడి ఆరకముందే పక్కు రాజకీయాలపేరున క్రియాశీల, లెఫ్ట్ రైట్ నికార్సైన నాయకత్వాన్ని కరివేపాకు చందంగా దులిపి పడేసినారు. మన పింక్ పార్టీ అధినేత, ఒక్క మహిళా లీడర్ ను ఓర్వలేదు, బిడ్డను లీడర్, మంత్రి ని చేసారు, కాని బిడ్డ స్థాయి కి మించిన ఒక్క మహిళా లీడర్ మనుగడను జీర్ణించుకోలేదు రెండు సమైక్యవాద పార్టీల నుండి, తాం -అంటే -తందాన, అనే టోళ్లతో జట్టు కట్టి అధికారం ముసుగులో 60ఏళ్ల సమైక్య పాలనలో లేని తెలంగాణ ప్రజల ఉమ్మడి ఆస్తులు దోచుకొని మొత్తం దేశం లోని అన్ని రాజకీయ ప్రాంతీయ పార్టీలకు పెట్టు బడి పెట్టె స్థాయికి వచ్చావు, ఆ సంపద ఎక్కడిది! ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ఇ -కార్ రేస్, ధరణి పేరుతో భూముల చెర పట్టారని, ప్రతి పథకం వెనుక దోచుకున్న దందా,ఒక్క వ్యవస్థను ఒక్క రాజకీయ నాయకున్ని, వదులకుండా దోచుకొని దాచుకొని, మళ్ళీ నేనే అనుకునే అతి నమ్మకం ముమ్మలను ముంచింది అనే అభిప్రాయాలు ఉన్నాయి,కాని పింక్ పార్టీని జనం రానివ్వలే, మీ వెంబడి ఉన్నోళ్లు అంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ కాలం నాటి నికార్సైన జనం కాదు అనేది తెలుసుకోవాల్సి ఉంటుంది, వెంట ఉన్న వాళ్ళు అంతా వస్తే తినేటోళ్ళు ఛస్తే ముండమోస్తాం అనే మామూలు జనం,ఫక్తు రాజకీయనాయకులు బానిస మనస్తత్వం ఉన్నోళ్లు అనే అభిప్రాయాలు జనం లో ఉన్నాయి అనే విమర్శల ఆధారంగా...పింక్ పార్టీ అధినేతకు ఓ మేలుకొలుపు వార్త లేదా లేదా ఉత్తరం లేదా కథనం"









## 95 కోట్ల మందికి
# సంక్షేమం

**దేశ జనాభాలో 64% మందికి సంక్షేమ పథకాలతో లబ్ధి.. మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ, జూన్ 29:** కేంద్ర సామాజిక భద్రత పథకాలతో దేశంలో 95 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని ప్రధాని మోదీ వెల్లడించారు. జనాభాలో 64 శాతం మందికి ఏదో ఒక రూపంలో సంక్షేమం అందుతోందన్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌వో) తన నివేదికలో ఈ విషయం వెల్లడించిందన్నారు. ఆకాశవాణిలో ఆదివారం ప్రసారమైన 'మన్ కీ బాత్' 123వ సంచికలో ఆయన ప్రసంగించారు. 2015కి ముందు వరకు దేశంలో 25 కోట్ల మంది మాత్రమే సామాజిక భద్రత కార్యక్రమాలతో ప్రయోజనం పొందారని చెప్పారు. ఇవాళ ఏదో ఒక పథకం ద్వారా 95 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఆరోగ్యం నుంచి సామాజిక భద్రత వరకు ప్రతి రంగంలో సంతుష్ట స్థాయికి చేరే దిశగా దేశం ముందుకెళ్తోందన్నారు. భారత్‌ను ట్రాకోమా(కంటివాపు) రహితదేశంగా ఐఎల్‌వో ప్రకటించడంపై ప్రధాని హర్షం వ్యక్తంచేశారు. దీని నిర్మూలనలో 'స్వచ్ఛ భారత్ అభియాన్', 'జల్‌జీవన్ మిషన్' కార్యక్రమాల సహకారం కూడా ఉందన్నారు. ఊబకాయాన్ని కూడా తగ్గించుకోవాలని పిలుపిచ్చారు. ఇందుకోసం నూనె వాడకాన్ని పది శాతం తగ్గించుకోవాలని పునరుద్ఘాటించారు. వివిధ యాత్రలకు బయల్దేరుతున్న భక్తులు, యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. 'సుదీర్ఘ కాలం తర్వాత సోమవారం నుంచి కైలాస్ మానసరోవర్ యాత్ర పునఃప్రారంభమవుతోంది. అమరనాథ్ యాత్ర 3వ తేదీ నుంచి మొదలవుతోంది. ఇటీవలే పూరీ జగన్నాథుడి రథయాత్ర జరిగింది. కొద్ది రోజుల్లో పవిత్ర శ్రావణ మాసం వస్తోంది. ఉత్తరం నుంచి దక్షిణం.. తూర్పు నుంచి పశ్చిమం వరకు సాగే ఈ యాత్రలన్నీ 'ఏక్ భారత్..శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయి' అని చెప్పారు.

## జగన్నాథ రథయాత్రలో విషాదం

**- గుడించా ఆలయం వద్ద తొక్కిసలాట**

**- ముగ్గురి మృతి, 50 మందికి గాయాలు**

పూరీ/భువనేశ్వర్, జూన్ 29: ఒడిశాలోని పూరి జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో గుండిచా ఆలయ సమీపంలో జరిగిన తొక్కిసలాటలో ఇద్దరు మహిళలు సహా ముగ్గురు మృతిచెందగా, దాదాపు 50 మంది గాయపడ్డారు. రథాల్లో కొలువైన దేవతామూర్తులను చూడటానికి వందలాది మంది భక్తులు ఒక్కసారిగా తోసుకుంటూ ముందుకు రావడంతో తొక్కిసలాట జరిగిందని పూరీ జిల్లా కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ స్వైన్ తెలిపారు. క్షతగాత్రుల్లో ఆరుగురి పరిస్థితి చాలా విషమంగా ఉందని చెప్పారు. పూజా సామగ్రిని తీసుకువెళ్తున్న రెండు ట్రక్కులు రథాల సమీపంలో రద్దీగా ఉన్న ప్రదేశంలోకి ప్రవేశించడంతో గందరగోళం మొదలైందని అధికారులు పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల దీక్షను విజయవంతం చేయండి

## తేదీలు 3,4,5 జూలై చలో ఉస్మానియా క్యాంపస్



**తొలి సమయం తొర్రూరు జూన్ 29**

తెలంగాణ అమరవీరుల ప్రాగణం ఉస్మానియా క్యాంపస్ హైదరాబాద్ సమయం ఉదయం 10 గంటలకు మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఈరోజు పాలకుర్తిలో చాకలి ఐలమ్మ విగ్రహం ముందు దీక్ష కరపత్రాన్ని విడుదల చేశారు ఈ కార్యక్రమానికి తెలంగాణ మలిదశ సంక్షేమ సంఘం జనగామ జిల్లా కన్వీనర్ మూల ప్రభాకర్ గౌడ్ అలాగే తెలంగాణ మలిదశ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కోశాధికారి పొలాస సోమయ్య పాల్గొన్నారు జనగామ జిల్లా కన్వీనర్ మూల ప్రభాకర్ గౌడ్ అధ్యక్షత వహిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆరు దశాబ్దాల పాటు పోరాటం సాగింది ఇందులో తొలిదశ పోరాటం 1969 నాటిదైతే మలిదశ ఉద్యమ పోరాటం 1996 నుంచి 2000 సంవత్సరం వరకు జరిగింది 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం తెలంగాణ రాష్ట్రం కోసం వలసాంధ్ర పాలకుల మరణ కాండలో 1400 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారు తెలంగాణ ప్రజలు ఉద్యమకారులు భార్య పిల్లల్ని కుటుంబాలను సైతం లెక్కచేయకుండా వలస ఆంధ్ర పాలకుల పోలీసు తూటాలకు తమ గుండెల్ని ఎదురొడ్డి లాటి దెబ్బలు తిని కేసులపాలై జైలు పాలై బ్రతికుండి బ్రతకలేక ఇంట్లో పూటకు లేక పస్తులుండి ఎవరికి చెప్పుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వలసాంధ్ర పాలకుల ముతులు నాకిన ఉద్యమ ద్రోహులను పార్టీలో చేర్చుకొని అధికారం కట్టబెట్టి అందెలమెక్కించారు తెలంగాణ ఉద్యమ ద్రోహుల అండ చూసుకొని అసలైన ఉద్యమకారులను విస్మరించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించినందుకు భారీ మూల్యంతో ఓటమి పాలయ్యింది ఆ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ల ముందు ఉద్యమకారులను గుర్తించి 250 గజాల స్థలం లో ఇండ్లు నిర్మించి ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అనడంతో ప్రజలు ఉద్యమకారులు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న ఉద్యమకారుల పట్ల గత బిఆర్ఎస్ ప్రభుత్వం అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుంది ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఝార?ండ్ చత్తీస్గఢ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు అమలుపరిచిన విధంగా స్వతంత్ర సమరయోధులుగా చేర్చి తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను గుర్తించి 250 గజాల ఇంటి స్థలం లో ఇల్లు నిర్మించి గుర్తింపు కార్డు లో ఇచ్చి 30 వేల పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లావుడియా రవి మాజీ సర్పంచ్ గోలి యాదవ్ రెడ్డి అరూరి సోమయ్య పుట్ట కుమార్ దౌపాటి యాకయ్య చిట్టూరి రామచంద్రం తమ్మడపల్లి అన్వేష్ చిన్నపాక వెంకటస్వామి రాయపర్తి మండలం తదితరులు పాల్గొన్నారు !

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధిస్తాం : బహుజన సంఘాలు

**తొలిసమయం కొత్తగూడెం, జూన్ 29**

భారత రాజ్యాంగం స్ఫూర్తికి విరుద్ధంగా ప్రస్తుత రాజకీయాలు జరుగుతున్నాయని భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో స్థానిక కొత్తగూడెం క్లబ్ లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని తాండ్ర వెంకటేశ్వర్లు, భూపతి శ్రీనివాస్, చదలవాడ సూరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులతో పాటు పలు సంఘాలు నాయకులు మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో దశాబ్దంపైగా పాలకుల పరిపాలన పరిశీలిస్తే సమైఖ్యాంధ్రాలో బీసీలకు జరిగిన అన్యాయమే మళ్ళీ పునరావృతం అవుతోందన్నారు. తెలంగాణలో మళ్లీ సంపన్న వర్గాలే రాజ్యమేలుతున్నాయని బడుగు, బలహీన వర్గాలను యాచించే స్థాయికి పరిమితం చేశారన్నారు. 78 ఏళ్ల స్వతంత్ర్య భారత వనితకు ఇదే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, సంక్షేమ పథకాలను ఎరవేస్తున్నారని తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో దామాషా వాటా దక్కకుండా కుట్రలు చేస్తూ బీసీలను పేదరికంలో నెట్టేస్తున్నారని చెప్పారు. 70 ఏళ్ల నుంచి అన్ని రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేస్తూ వస్తున్నాయన్నారు. తెలుగు రాష్ట్రాల్లో స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ ముఖ్యమంత్రి కాలేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి, స్థానిక సంస్థలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల పట్ల తమ విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని కోరారు తెలంగాణలో త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేలా చట్టపరమైన రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా కుల గణన పేరిట రాజకీయ పార్టీలు వారికి అనుగుణంగా బీసీలను పావులాగా వాడుకుంటున్నారని ఆరోపించారు. స్వాతంత్రం వచ్చినప్పుడు నుంచి పాలకవర్గాలతో బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన




వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి కార్యక్రమాలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్ర రావు, మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిపిఐ నాయకులు జర్పుల ఉపేందర్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు కురిమెళ్ల శంకర్, 27 వార్డు మాజీ కౌన్సిలర్ ప్రసాద్, న్యాయవాదులు సాధిక్ పాషా, అనుదీప్, సీపీఎం పార్టీ లిక్కి బాలరాజు, కాపు కృష్ణ, రమేష్, నవతన్, బీసీ నాయకురాలు సింధు తపస్వి తదితర బహుజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలతోనే పార్టీ విస్తరణ

## పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకం కావాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 29**

మతోన్మాద కార్పొరేట్ రాజకీయ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.స్థానిక మంచి కంటి భవన్లో కొత్తగూడెం పట్టణ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు పార్టీ నిర్మాణం పని పద్ధతులు అంశంపై క్లాసు బోధిస్తు ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా పార్టీ విస్తరణ పెరుగుదల ఉంటుందని అన్నారు.ప్రజా సమస్యలపై ప్రజలను ఐక్యం చేయాలని మతం పేరుతో జరిగే విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల్లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. బిజెపి మతం పేరుతో ప్రజలను విభజించు పాలించు అనే బ్రిటిష్ విధానాన్ని అమలు చేస్తుందని విమర్శించారు. ప్రతి అంశాన్ని మత రంగు పులిమి తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకుంటు ప్రజల మధ్య చీలికలు తెస్తున్నారని దుయ్యబట్టారు.దేశ సంపదను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతూ పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతు న్నారని విమర్శించారు. ప్రస్తుత రాజకీయాలు వ్యాపారం అయిపోయిన సందర్భంలో కుల మత రాజకీయాలు ముందుకు వస్తున్న నేపథ్యంలో స్వచ్ఛమైన రాజకీయాలు పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని రాజకీయాలలో విలువలు బతికే ఉన్నాయని నమ్మకం ప్రజలకు కల్పించాలని రాజకీయాలలో విలువలకు నిలువటద్దంగా కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయి అనే విశ్వాసానికి రేకెత్తించాలని తెలియజేశారూ. వర్గ పోరాటాలకు ఆటంకంగా ఉన్న మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాన్ని ఐక్యం చేయాల్సిన బాధ్యత వారిలో మతోన్మాదానికి వ్యతిరేకంగా సైద్ధాంతిక అవగాహనను పెంపొందించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందని గుర్తు చేశారు. మత రాజకీయాలపై ప్రజలను విభజించాలని చూస్తున్న వారికి ప్రజా సమస్యలను తీసుకొని పోరాటాల ద్వారా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలపై పోరాటాల చేస్తూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఇందిరమ్మ ఇళ్లు ప్రచార అర్భాటమే తప్ప ఆచరణ కనపడట్లేదు ఆరోపించారు.కొత్తగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ నాయకులు ఆలేటి శ్రీను అన్నవరపు ఇందిరా పప్పుల ప్రమోద్ యన్ ఎస్ రాజు వాణి గడల నరసింహారావు పద్మ రజిత మహేశ్వరి బాలకృష్ణ రాములు రఘు నాగదుర్గ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే రాకను ఘనంగా స్వాగతించాలి

## ముఖ్యనాయకులకు ఎమ్మెల్యే నాయిని దిశా నిర్దేశం

**తొలి సమయం వరంగల్ జూన్ 29**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని జిల్లా కాంగ్రెస్ భవన్ లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి హాజరైన పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతు జులై 4వ తారీఖున ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని వారిని ఘనంగా స్వాగతించాలని, మన నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అందరు తరలి వెళ్లాలని ఇందుకుగాను తగిన ఏర్పాట్లలో ఉండాలని ముఖ్య నాయకులందరికి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో పాటు %ణజజ% ప్రెసిడెంట్ ఎర్రబెల్లి స్వర్ణ, నియోజకవర్గ కార్పొరేటర్లు డివిజన్ ప్రెసిడెంట్లు ముఖ్య నాయకులు హాజరైయ్యారు



# చెరువులు,కుంటలు వెంటనే నింపాలి

## సర్పంచుల పోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి

**బచ్చన్నపేట జూన్ 29 తొలి సమయం న్యూస్**



గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిండుకుండల చెరువులు నిండి కళకళలాడే గ్రామాలు నీళు లేక ఏడారి అయ్యేదాకా చూస్తారా అని సర్పంచుల పోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అధికారులను, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు ఓ ప్రకటన ద్వారా మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో బచ్చన్నపేట మండలంలో ఏనాడు నీటి కొరత ఏర్పడలేదు అని, బిఆర్ఎస్ ప్రభుత్వం ముందస్తుగా చెరువులను గోదారి జలాలతో నింపడంతో రైతులు పంటలను సమృద్ధిగా పండించే వారు అన్నారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెరువులు నింప లేకపోతున్నారని, దీని ద్వారా రైతులకు నీటి కొరత ఏర్పడి వ్యవసాయం మీద తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. గతంలో నీళ్లు విడుదల చేయక వరి పంట పండించే రైతులకు భారీ నష్టం జరిగిందని అన్నారు. ఇరిగేషన్ డి ఈ, ఏ ఈ, మంగీలాల్ బచ్చన్నపేట మండలానికి నీటిని విడుదల చేయమని ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చెరువులు, కుంటలను వెంటనే నింపి రైతులకు నీటిని అందించాలని కోరారు.

# మదర్ డైరీ చైర్మన్ గా ఏకగ్రీవంగా రెండవసారి ఎన్నికైన కర్రె మహేష్

**బచ్చన్నపేట జూన్ 29 తొలి సమయం న్యూస్**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్ని గ్రామంలో మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సంఘం నిర్వహించిన ఎలక్షన్ లో మదర్ డైరీ అధ్యక్షులుగా రెండవసారి కర్రె మహేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు అనంతరం వారు మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన పాల ఉత్పత్తిదారులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పాల ఉత్పత్తులను నిరంతరం సేవలందిస్తామని ఈ సందర్భంగా అన్నారు డైరెక్టర్లు తాటికొండ రామాంజనేయులు,బందెల లక్ష్మీపతి, మల్గా అనిల్ ,పులి రాజు, నాలుగాళ్ల పరశురాములు, కర్రె నరేష్, పిట్టల మల్లయ్య, కొరిమి రాజు, దాసారం వినయ్, పోతరాజు ఐలయ్య

# ఆవేదన వ్యక్తం చేస్తున్న కాలనీ యువత

**అంధకారంలో ఎస్సీ కాలనీ**

**అంధకారంలో కుమ్మరికుంట్ల ఎస్సీ కాలనీ**

**- కొన్ని నెలలుగా కాలనీలో వెలగని వీధి దీపాలు**

**- పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్**



**దంతాలపల్లి తొలి సమయం ,జూన్ 29 :**

దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల ఎస్సీ కాలనీలో గత కొన్ని నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదని కాలనీ యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో వివేక్ రామ్ పాలనలో ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అంధకారంలో బిక్కుబి క్కుమంటూ గడుపుతున్నమన్నారు. రోడ్లపై అంధకారం అలుముకోవడంతో విషపురుగులు సంచారం అధికంగా ఉంటుందని,కాలనీ పక్కనే ఉన్న తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం ముందు వీధి దీపాలు లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని, స్పెషల్ ఆఫీసర్ పట్టించుకున్న పాపాన పోలేదని,అసలు మా గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ ఉన్నట్టా ? లేనట్టా ? అని యువత ప్రశ్నిస్తున్నారు.స్పెషల్ ఆఫీసర్ పట్టించుకోకపోవడంతో కాలనీవాసుల బాధలు వర్ణతీతంగా ఉన్నాయని కాలనీ యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వీధి దీపాల సమస్య పరిష్కరించాలని ఎస్సీ కాలనీ చీకట్లో నుంచి వెలుగులోకి తేవాలని కోరుతున్నారు.

# మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శ

## తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జూన్ 29**

పెద్ద వంగర మండలం కోరిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ తల్లి ఎర్ర మల్లమ్మ మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేసినతొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్హనుమ్లా తిరుపతిరెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్కేతిరెడ్డి నిరంజన్ రెడ్డిహనుమాన్ల నరేందర్ రెడ్డిఈ కార్యక్రమంలో కోరిపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# మన దేశ భవిషత్తు - మన అభివృద్ధి ప్రయాణం గురించి మన్ కీ బాత్ కార్యక్రమం

## బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



తొలి సమయం వరంగల్ జూన్ 29

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 34వ డివిజన్ లో శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ స్వగృహంలో మన్ కీ బాత్ కార్యక్రమన్ని బీజేపీ నాయకులతో కలిసి వీక్షించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ .అనంతరం మోదీ సందేశాన్ని వివరించి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు, జూన్ 29న "మన్ కీ బాత్" కార్యక్రమం 123వ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ దేశ ప్రజలతో తన మనసులోని భావాలను పంచుకున్నారని,ఈ రోజు కార్యక్రమంలో కొన్ని కీలక అంశాలపై దృష్టి సారించారని, ముఖ్యంగా ఇటీవల జరిగిన యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ మెచ్చుకున్నారు. దేశవ్యాప్తంగా ఈ యోగ దినోత్సవాన్ని ఎంతో శ్రద్ధతో నిర్వహించారని మెచ్చుకున్నారని,పదేళ్ల కిందట యోగా దినోత్సవం ప్రారంభమైందన్న మోదీ..ఏటా..యోగా దినోత్సవంలో పాల్గొనే వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది అన్నారు. ప్రజలు తమ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకున్నారని తెలిపారు. విశాఖపట్నంలో 3 లక్షల మంది ఒకేసారి యోగా చేశారని మోదీ గుర్తుచేశారు.తద్వారా గిన్నీస్ రికార్డ్ సాధించారని తెలిపారు. అలాగే 2వేల మందికి పైగా గిరిజన విద్యార్థులు108 సూర్య నమస్కారాలు చేసి మరో గిన్నీస్ రికార్డు సాధించారని మోదీ గుర్తుచేశారని,వివరించారు. అనంతరం "అమ్మ పేరుతో ఒక మొక్క"కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటడం జరిగింది.ఈ కార్యక్రమం లో కందుకూరి విజయ్ కుమార్,బీజేవైఎం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ రంజీత్,మన్ కీ బాత్ మండల కన్వీనర్ ముత్తినేని రజిత,బోడకుంట్ల శివశంకర్,చేవెళ్ల సతీష్, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ 29వ వార్షిక నివేదిక సమావేశాన్ని

# ప్రారంభించిన బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ రావు




తొలి సమయం వరంగల్ జూన్ 29

కె ఆర్ గార్డెన్ దేశాయిపేట్ రోడ్, పోచమ్మమైదాన్, వరంగల్ నందు ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ రావు అధ్యక్షతన జరుపుకుంటుఈ ఆర్థిక సంస్థములలో 14.24% వృద్ధితో డిపాజిట్లు రూ.219.20 కోట్లకు చేరినవి.అని రుణాల మంజూరలో 13.20% వృద్ధిలో రూ. 154.13 కోట్లకు చేరి మొత్తము బిజినెస్ రూ. 373. 43 కోట్లకు చేరుకున్నది.ఈ ఆర్థిక సంవత్సరములో స్థూల లాభం రూ. 3.03 కోట్లు కాగా అందులో రూ. 60.90 లక్షల ఆదాయపు పన్ను చెల్లించగా నికరలాభం రూ. 2.22 కోట్లు అర్పించింది.నిరర్థక ఆస్తులు ఈ ఆర్థిక సం?ములో స్థూల నిరర్థక ఆస్తులు 2.17% మరియు నీత నిరర్థక ఆస్తులు 0.791. ఉన్నదని తెలుపటకు సంతోషిస్తున్నాము .డిపాజిట్ దారులకు రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు (%ణ×జ+జ%) డిఐసి జిసి ద్వారా రూ. 5 లక్షల వరకు ఇన్సురెన్స్ సౌకర్యం కలదు.ఈ ఆర్థిక సంవత్సరములో నూతనంగా 4 శాఖలను ప్రారంభించినామని తెలుపుటకు సంతోషిస్తున్నాము అవి హనుమకొండ గోపాల్ పూర్, మహబూబాబుద్ జనగాం మరియు వడ్డేపల్లిబ్యాంకు వైస్ చైర్మన్ తోట జగన్నాథం, డైరెక్టర్లు వేణుగోపాల్ ముందడ, కూరపాటి చంద్రమౌళి, తోట సంపత్ కుమార్, మహమ్మద్ గౌసుద్దీన్, ఒడితర పవన్ కుమార్, బొమ్మినేని పాపి రెడ్డి, పొన్న హరినాథ్, పోలేపాక రవికుమార్, బందారి భార్గవి, మంద స్వప్న, నామినేట్ డైరెక్టర్లు అపరాజు రాజేంద్రకుమార్, పుల్లూరి సుధాకర్, బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎం సత్యనారాయణ రావు, వరంగల్ %ణజూ% కోదండ రాములు, హన్మకొండ %ణజూ% సంజీవ రెడ్డి, %ూ=% అన్నమనేని జగన్మోహన్ రావు, సేల్స్ ఆఫీసర్ కె రవీందర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ డి-కోడింగ్ వర్క్ షాప్ ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

## అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి నాయిని



తొలి సమయం వరంగల్ జూన్ 29

హన్మకొండ అంబెద్కకర్ భవన్ లొ నిర్వహించిన మెడికల్ డీ-కోడింగ్ వర్క్ షాప్ ను పశ్చిమ నియొజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిదిగా హజరై ప్రారంబించారు ఈ సందర్బంగ అయన మాట్లాడుతూమన వరంగల్ నగరంలో ఇలా ఒక గొప్ప మెగా వర్క్‌షాప్ జరుగుతుండటం గర్వంగా ఉందని మెడికల్ డికోడింగ్ అనేది ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చాలా పెద్ద కెరీర్ మార్గం అవుతోంది. మీరు %×చీణ×ూ% నుంచే %ఖూ, ఖఖ% లాంటి దేశాలకు కోడ్ చేసే అవకాశం పొందుతున్నారని ఇదే డిజిటల్ ఇండియా శక్తి అని అన్నారు.టాట్ ఫ్లోస్ వంటి అకాడమీ ఇప్పటి వరకు 30,000 మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును నిర్మించింది. ఇది గర్వించదగిన విషయం.ఈ రోజు మీరు తీసుకున్న ఈ ఒక అడుగు, రేపటి గొప్ప కెరీర్‌కు మొదటి మెట్టు అవుతుందని అన్నారు.కార్యక్రమం నిర్వాహకులైన టాట్ ఫ్లోస్ టీమ్‌ని అభినందించి ఇలాంటి కార్యక్రమాలకు మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు,ఈ సదవకాశాన్ని సద్వినియొగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు.అంతకుముందు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్, బంక సరళ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు వర్ధన్ రెడ్డి, బంక సతీష్,యూత్ నాయకులు కేతిడి దీపక్ రెడ్డి,రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

## బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు విద్యార్థి నాయకుడు గెల్లు శ్రీనివాస్ అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నాం

## కేసీఆర్, కేటీఆర్ పై అసత్య ప్రచారాలు చేస్తే తిప్పికొడదాం



తొలి సమయం వరంగల్ జూన్ 29

బీఆర్ఎస్వీ హనుమకొండ జిల్లా విద్యార్థి నాయకులతో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ వడ్డేపల్లిలోని వారి ఇంటి వద్ద విద్యార్థి నాయకులతో ఆదివారం సాయంత్రం ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా దాస్యం భాస్కర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడుదాం అని పిలుపునిచ్చారు.విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో గురుకులాలు, పాఠశాలల సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించాలని విద్యార్థి నాయకులకు సూచించారు. గురుకులాలు, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో మౌలిక వసతుల కొరతలను ఎత్తిచూపుదామని ,ఆయా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాడుదాం అని పిలుపునిచ్చారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పార్టీ పరంగా విద్యా కమిటీలను సైతం ఏర్పాటు చేద్దామని తెలిపారు.విభజన చట్టంలో పేర్కొన్న కేంద్రీయ విద్యాసంస్థలు, ఇతర విద్యాసంస్థల సాధన కోసం ఉద్యమిద్దామని తెలిపారు. విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తూనే యూనివర్సిటీ అస్తిత్వం కాపాడడం కోసం నిలబడదామని విద్యార్థి నాయకులతో అన్నారు.కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ పై జరిగే అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొడదామని పిలుపునిచ్చారు.భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు శరత్ చంద్ర, రంజిత్, రాకేష్ యాదవ్, శ్రీకాంత్ చారి, అనిల్, శ్రవణ్, స్నేహిత్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య సంఘం సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



తొలి సమయం వరంగల్ జూన్ 29

ఈ రోజు వరంగల్ లోని రామన్నపేట ఆర్యవైశ్య సంఘం సత్రంలో నిర్వహి చిన ఆర్యవైశ్య సంఘం సమావేశంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ఆర్యవైశ్య సంఘం సత్రాన్ని సందర్శించడం జరిగింది.ఆర్యవైశ్య సంఘం నాయకులు తమ సంఘం సమస్యలను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి దృష్టికి తీసుకురావడం జరిగింది వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి సమస్యలు విని తెలు సుకొని అక్కడికక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించారు. భవిష్యత్తులో కూడా ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామని, సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా కొండా మురళి హామీ ఇచ్చారు. జక్కులుద్దీన్ లోని ఎకరం భూమిని ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి కేటాయిస్తామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంప్రజలు, కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,మహిళా నాయకులు, యూత్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ప్రదర్శనను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



తొలి సమయం వరంగల్ జూన్ 29

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా వారి ఆధ్వర్యంలో వరంగల్ మహానగర పాలక సంస్థ వారి సహకారంతో ఈరోజు హనుమకొండ భద్రకాళి బండ్ లో వీధి ఆహార విక్రయదారుల వంట కళల ప్రదర్శన మరియు అమ్మకాన్ని (స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ప్రదర్శన) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, అనంతరం ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ రకాల వీధి ఆహార పదార్థాలు, వంటకాలను పరిశీలించి రుచి చూశారు,మెప్మా వారు పట్టణ పేదరిక నిర్మూలన, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం మరియు మహిళా సంఘాలను బలోపేతం చేయడం వంటి కార్యక్రమాలను చేపడుతూ.. స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాల ద్వారా,మెప్మా వీధి వ్యాపారులకు మరియు చిన్న వ్యాపారాలకు ఆర్థికంగా ఎదగడానికి,సహాయపడుతుండటం చాలా అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మరియు స్థానిక కార్పోరేటర్లు నాయకులు కర్యకర్తలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు, కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు ఉత్తేజిత ప్రసంగం



తొలి సమయం వరంగల్ జూన్ 29

ఐక మత్యమే బలం అని, అవస రమైన ప్రతి సంద ర్భంలో కూడా మరింత ఐక్యత ప్రదర్శిస్తూ ముందుకు సాగాలని మున్నూ రుకాపు ప్రము ఖులు పిలుపునిచ్చారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవులకు హైదరాబాద్ జలవిహార్ ప్రాంగణంలో ఆదివారం ఎన్నికలు జరిగాయి.ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిన అనంతరం జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి జోగు రామన్న, ఎన్నికల ప్రధానాధికారిగా వ్యవహరించిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జే.డీ.లక్ష్మీనారాయణ, సంఘం అత్యున్నత నిర్ణాయక మండలి అపెక్స్ కౌన్సిల్ సభ్యులు సీ.విఠల్,రౌతు కనకయ్య,మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్,మీసాల చంద్రయ్య, పటేల్ ఎంటర్ ప్రెన్యూర్స్ ప్రముఖులు డాక్టర్ పీఎల్ఎన్ పటేల్ తదితర ప్రముఖులు ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపులు చూపిన ఐక్యతను, శక్తిని స్ఫూర్తిగా తీసుకుని మున్నూరుకాపులం ముందుకు సాగుదామన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో మున్నూరుకాపులు బీఆర్ఎస్ నుంచి 10మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికయితే, కాంగ్రెస్ నుంచి 2023లో ఒక్కరు మాత్రమే ఎన్నికయ్యారని తెలిపారు.గత 75ఏండ్లలో మున్నూరుకాపు మంత్రి లేని కేబినెట్ ఇదొక్కటేనని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.కులగణన సందర్భంగా పాలకులు మున్నూరుకాపు జనాభాను తక్కువ చేసి చూపడం కూడా ఒక కుట్రేనని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.మనమందరం వివిధ సంఘాలుగా కాకుండా అపెక్స్ కౌన్సిల్ పొందుపర్చిన రాజ్యాంగం ప్రకారం"ఒకే కులం-ఒకే సంఘం"నినాదంతో ముందుకు సాగడం ద్వారా మరింత ఐకమత్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు.సంఘం మాజీ అధ్యక్షుడు కొండా దేవయ్య అనవసరమైన వాదనతో రాజ్యాంగానికి విరుద్ధంగా వేరుపడడం విచారకరమని ఎంపీ వద్దిరాజు చెప్పారు.అపెక్స్ కౌన్సిల్ అత్యున్నత నిర్ణాయక మండలి అని,ఇదే సుప్రీం అని,దాని నిర్ణయాలే ఫైనల్ అని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.భవిష్యత్తులో మున్నూరుకాపులంతా ఒకే గొడుగు కిందకు వస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.మన పిల్లలను బాగా చదువిస్తూ,వ్యాపార రంగంలో అడుగుపెట్టి ఆర్థికంగా బలపడుతూ రాజ్యాధికారం దిశగా అడుగులేద్దామని, ఇందుకు ఐకమత్యంతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.మనం గతంలో అనుకున్న మాదిరిగా హైదరాబాద్ నగరంలో భారీ బహిరంగ జరిపి మున్నూరుకాపుల సంఘటిత శక్తిని లోకానికి చాటి చెబుదామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ,మన జనాభాను తక్కువ చేసి చూపించడం రాజకీయంగా అణచివేయాలని కుట్ర పన్నారన్నారు. మంత్రిమండలిలో మున్నూరుకాపు వారికి చోటివ్వకపోవడం బాధాకరమని చెప్పారు.అపెక్స్ కౌన్సిల్ సభ్యులు సీ.విఠల్ మాట్లాడుతూ, సంఘం ఎన్నికలు గొప్పగా, ప్రజాస్వామ్యయుతంగా జరిగాయన్నారు.అపెక్స్ కౌన్సిల్ రూపొందించిన నియమ నిబంధనలు (బై లా) దేశ ప్రజలకు భారత రాజ్యాంగం మాదిరిగా మున్నూరుకాపులకు రాజ్యాంగం వంటిదన్నారు.మన సంఘాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్మించుకుంటూ, బలోపేతం చేసుకుంటూ హైదరాబాద్ నగరంలో భారీ బహిరంగ జరుపుకుందామని తెలిపారు.అపెక్స్ కౌన్సిల్ సభ్యులు రౌతు కనకయ్య మాట్లాడుతూ,రాష్ట్రంలో అత్యధిక జనాభా మున్నూరుకాపులదేనని స్పష్టం చేశారు.నిబద్ధతతో పని చేసుకుంటూ ముందుకు సాగితే ఏదైనా సాధించవచ్చని, త్వరలో రాజకీయ తరగతులు కూడా నిర్వహించుకుని రాజ్యాధికారం సాధించుకునే దిశగా వడివడిగా అడుగులేద్దామన్నారు.స్వర్గీయ బొజ్జం నర్సింహులు రాసిన "మున్నూరుకాపు కుల అధ్యయనం 1920-67 పుస్తకాన్ని ఎంపీ రవిచంద్ర, ఐపీఎస్ మాజీ అధికారి జే.డీ.లక్ష్మీనారాయణలకు కనకయ్య బహుకరించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ఐక్యత,సత్తా చూపించాల్సిన అవసరం ఉందన్నారు.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రాజ్యాధికారం అందుకునేందుకు మనం మొదట ఆర్థికంగా మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు.సరైన ప్రణాళిక,కార్యాచరణతో ముందుకు సాగితే విజయమే మనదేనన్నారు.ఈ సందర్భంగా పటేల్స్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్ వర్క్ ప్రముఖులు డాక్టర్ పీఎల్ఎన్ పటేల్ మాట్లాడుతూ,ఈ ఎన్నికలు చరిత్రలో, నిలిచిపోతాయని,33జిల్లాల నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్న ఈ ప్రక్రియ కన్నుల పండువగా జరిగిందన్నారు.ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు పటేల్స్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్ వర్క్ ప్రముఖులు అందించిన చేయూతను ఎంపీ రవిచంద్ర, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు విఠల్, కనకయ్య,మీసాల చంద్రయ్య,ఎన్నికల ప్రధానాధికారి జే.డీ. లక్ష్మీనారాయణ, అధికారులు మంగపతి బాబు,ఎర్రా నాగేంద్రబాబు, ఊసా రఘు, లవంగాల అనిల్ తదితర ప్రముఖులు కొనియాడారు.

# ప్రశ్నను, జర్నలిజాన్ని బంధిస్తే...

- మహా న్యూస్ ఛానల్ పై దాడిని ప్రజాస్వామ్యం రాజ్యాంగం, ప్రశ్నించే గొంతులపై దాడి గానే భావించాల్సి ఉంటుంది
- "షేక్ బందగి, షోయబుల్ల ఖాన్, కాళోజి, దాశరధి లాంటి జర్నలిస్టులు, ప్రశ్నించే గొంతులు నడయాడిన నేల తెలంగాణా లో మీడియా సంస్థలపై ఆకతాయి, మూకల దాడులు సరికాదు, తెలంగాణ సంస్కృతికి ఈ విధానాలు తో సారూప్యత లేదు.నిజాలు చెప్పాలి,
- తెలంగాణా చరిత్ర అంతా ప్రశ్నించిన వారితో పరివ్యాప్తమైయున్నది అనేది తెలుసుకోవాలి
- అవసరం కోసం ప్రాంతీయ బేధాలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకో దానికి నువ్వు అనుకున్నంత వెర్రిపప్పలు కాదు తెలంగాణ జనం, గాలి నేల చెట్టు పుట్ట చేను చేమ వాగు వంక.."

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జూన్ 29:**

" ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకాలం నాటి తెలంగాణ సమాజం పింక్ పార్టీ వెంబడి లేదు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా సుమారు ఏడు దశాబ్దాలు సాగిన పోరాటం లో ఆర్ యెస్ యు నుండి ఆర్ యెస్ యెస్ వరకు పరస్పర వ్యతిరేక భావాలు ఉన్నప్పటికీ కడుపులో కత్తులు పెట్టుకొని ఒకటయ్యారు. ఆ విదంగా వచ్చిన తెలంగాణలో అమరవీరుల రక్తపు తడి ఆరకముందే పక్కు రాజకీయాలపేరున క్రియాశీల, లెఫ్ట్ రైట్ నికార్సైన నాయకత్వాన్ని కరివేపాకు చందంగా దులిపి పడేసినారు. మన పింక్ పార్టీ అధినేత, ఒక్క మహిళా లీడర్ ను ఓర్వలేదు, బిడ్డను లీడర్, మంత్రి ని చేసారు, కాని బిడ్డ స్థాయి కి మించిన ఒక్క మహిళా లీడర్ మనుగడను జీర్ణించుకోలేదు రెండు సమైక్యవాద పార్టీల నుండి, తాం -అంటే -తందాన, అనే టోళ్లతో జట్టు కట్టి అధికారం ముసుగులో 60ఏళ్ల సమైక్య పాలనలో లేని తెలంగాణ ప్రజల ఉమ్మడి ఆస్తులు దోచుకొని మొత్తం దేశం లోని అన్ని రాజకీయ ప్రాంతీయ పార్టీలకు పెట్టు బడి పెట్టె స్థాయికి వచ్చావు, ఆ సంపద ఎక్కడిది! ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ఇ -కార్ రేస్, ధరణి పేరుతో భూముల చెర పట్టారని, ప్రతి పథకం వెనుక దోచుకున్న దందా,ఒక్క వ్యవస్థను ఒక్క రాజకీయ నాయకున్ని, వదులకుండా దోచుకొని దాచుకొని, మళ్ళీ నేనే అనుకునే అతి నమ్మకం ముమ్ములను ముంచింది అనే అభిప్రాయాలు ఉన్నాయి,కాని పింక్ పార్టీని జనం రానివ్వలే, మీ వెంబడి ఉన్నోళ్లు అంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ కాలం నాటి నికార్సైన జనం కాదు అనేది తెలుసుకోవాల్సి ఉంటుంది, వెంట ఉన్న వాళ్ళు అంతా వస్తే తినేటోళ్ళు ఛస్తే ముండమోస్తాం అనే మామూలు జనం,ఫక్తు రాజకీయనాయకులు బానిస మనస్తత్వం ఉన్నోళ్లు అనే అభిప్రాయాలు జనం లో ఉన్నాయి అనే విమర్శల ఆధారంగా...పింక్ పార్టీ అధినేతకు ఓ మేలుకొలుపు వార్త లేదా లేదా ఉత్తరం లేదా కధనం"

తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ జూన్ 28:

ప్రశ్నించే వాళ్ళతో, జర్నలిస్టులతో పెట్టుకున్నోళ్లు అంతా బ్రతికి బట్ట కట్టిన చరిత్ర లేదు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి భారత దేశ స్వతంత్రోద్యమ కాలం, తొలి మలి దశ తెలంగాణ ఉద్యమం వరకు నాటి







చరిత్ర లోతుల్లోకి తొంగి చూస్తే... జర్నలిస్టుల, ప్రశ్నించే గొంతుల జోలికొస్తే చరిత్ర హీనులు గానే మిగిలారు, పారిపోయి పలాయనం చిత్త గించారు అనే అక్షర సత్యాన్ని, పింక్ పార్టీ అర్ధం చేసుకోవాలి అనే అభిప్రయాలు తెలంగాణ సమాజంలో చర్చోప చర్చలు సర్వత్రా ఆసక్తిని రేకెత్తు స్తున్నాయి, నువ్వు చేస్తే సంసారం ఎదుటి వాళ్ళు చేస్తే వ్యభిచారమా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి, కాలేశ్వరం ప్రాజెక్టును కెసిఆర్ కు ఏటీఎంగా ఉపయోగించుకొని లక్ష కోట్లు అవినీతి వరద పారించావు, అందులో పనిచేసిన అధికారులు ఇంజనీర్లు పందికొక్కులు మెక్కినట్లు మెక్కారానే అపవాదు నిజమా!కదా అనే చర్చ మొత్తం దేశంలోనే వైరల్ అవుతున్నాయి, ఫోన్ టాపింగుతో రాజకీయ ప్రత్యర్ధులు, బడా వ్యాపారస్తులు, కార్పొరేట్ దిగ్గజాలు, ఫైనాన్స్ మాఫియా, కలెక్టర్లు జడ్జిల ఫోన్ లు ట్యాప్ చేసావా!లేదా?బ్లాక్ మెయిల్ తో అంతులేని అక్రమ సంపదను పోగసుకున్నావా! లేదా ఉప ఎన్నికల్లో వేల కోట్లు కుమ్మరించి, హుజురాబాద్ ఈటెల పింక్ పార్టీ అధినేత అవినీతి ప్రతాపం చూపెట్టారా!లేదా మునుగోడు ఎన్నికల్లో డబ్బులు ఏర్లు పరించావు గెలిచావా! లేదా నువ్వు ఏర్పాటు చేసుకున్న క్యాబినెట్ కీలు బొమ్మలను ఏనాడైనా మీడియా ఫ్రంట్ లైన్ లో అచ్చు కానిచ్చావా! లేదా మొత్తం కుటుంబం మరియు ఆ రావు ఈ రావులతో అవుట్ డేటెడ్ అధికారులను కూడగట్టి ఫోన్ ట్యాపింగ్ అక్రమ వ్యవస్థలో పావులు గా ఉపయోగించు కున్నావా! లేదా ఇక నీ పుత్ర రత్నం వ్యవహారం సినీ తారలమోజులో పడి పరుపు సమయంలోని ముచ్చట్లు విని బ్లాక్ మెయిల్ కు పాల్పద్దాడని ఆరోపణలు ఉన్నాయా లేవా!లేదా అంటే మీ దూకుడును పరిశీలిస్తే నిజమే అనే సమాధాదానాలు సామాన్యులకు రాక మానవు,సిట్, ఘోష్ కమిషన్, ఏసీబీ సీబీఐ ఇతరత్రా స్వతంత్ర సంస్థలు విచారణ చేపడుతున్న సందర్భంలో దొంగా అంటే భుజాలు తడుపు కున్నట్లు తొందరపాటు ఎందుకు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆంధ్రా మీడియా పక్షపాత ధోరణి ని తెలంగాణ జర్నలిస్ట్ వ్యవస్థ తన అక్షరాన్ని సంధించి పొలిమేర దాటించింది, షేక్ బందగీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వాముల దేశ్ ముకు లకు వ్యతిరేకంగా ప్రశ్నించే గొంతుకగా ప్రాణాలు అర్పించి చరిత్రలో ఓ పేజీ రాసుకున్నాడు, దశరధి, కాళోజి లాంటి వారు నిజాం, ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా జర్నలిస్టులుగా, ప్రశ్నించే గొంతుకలుగా తెలంగాణ నేల పై లో నడయాడారు గాలి ధూళిలో పరివ్యాప్తం అయ్యారు, అలాంటి నేలలో, పింక్ పార్టీ అధినేతకు 10సంవత్సరాలు గౌరవంగా అధికారాన్ని ప్రజలు ఇచ్చారు, నీకుటుంబాన్ని మొత్తంగా మంత్రులుగా మోసారు, వేలకోట్లు అక్రమ ఆస్తులు మూట గట్టుకొన్నావు, మొత్తం ఆరోపణలు అని నిరూపించు కోవాలి, పింక్ నేతలకు కొండంత ఓపిక ఉండాలి, ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని గౌరవించాలి, కాని విచారణ జరుగుతున్న సందర్భంగా మీడియా, రకరకాల వార్తలు దర్యాప్తు సంస్థ లకు అర్ధం చేసే ప్రయత్నం లో వార్తలు వండి వర్చుతున్నారు.. వాటిని లీగల్ గా ఎదురుకోలేక గత సమైక్య పాలకులు, బ్రిటిష్ పాలకులు అవలంభించిన ప ద్దతులు, వేధింపులు, భయభ్రాంతులు పాల్పడడం పింక్ అధినేతలు ఫాలో అవుతున్నారు, మీడియా, మరియు ప్రశ్నించే గొంతులతో పెట్టుకున్నోళ్లు చరిత్ర లో నిలబడలేదు అనేది పింక్ పార్టీనేతలు అర్ధం చేసుకొని, మళ్ళీ తెలంగాణ లో బిఆర్ యెస్ పార్టీ నిర్మాణ, పునర్వ్యవస్థీకరణ కోసం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని నాలుగవ స్తంభమైన జర్నలిస్ట్ వ్యవస్థ పైకి మూర్ఖులను మూకలను ఉసికొలిపి,ఉత్త శరీరాలతో దాడుల సంస్కృతిని కొనసాగిస్తే తెలంగాణ సమాజం యాక్సెప్ట్ చేయదు అని పింక్ నేతలు గ్రహించాలి..









## మహా న్యూస్ ఛానెల్‌ని సందర్శించిన
# టీయుడబ్ల్యూజే, ఐజేయు నేతలు

తొలి సమయం వరంగల్ జూన్ 29

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఓ కథనాన్ని ప్రసారం చేసిన మహా న్యూస్ ఛానెల్ పై ఇవ్వాళ బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు దాడి జరిపి, విధ్వంసం సృష్టించిన సంఘటనపై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం తీవ్రంగా స్పందించింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణలు జూబ్లీహిల్స్ లోని మహా న్యూస్ ఛానెల్ కార్యాలయాన్ని సందర్శించి విధ్వంసం జరిగిన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందిని వారు పలకరించి సంఘటన పూర్వపరాలను అడిగి తెలుసుకున్నారు. ఛానెల్ సిఎండి వంశీని కలిసి మనోధైర్యాన్ని అందించారు. అనంతరం విరాహత్ అలీ మీడియాతో మాట్లాడుతూ, హింసకు దూరంగా, శాంతియుత పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి హింసాత్మక ఘటనలు దురదృష్టకరమన్నారు. మీడియా సంస్థపై ఇనుప రాడ్లు, కర్రలు, బండ రాళ్లతో హింసాత్మకంగా ఇలాంటి దాడులు జరపడం ఇది ప్రథమం అన్నారు. తెలంగాణ రాష్ట్రం మానవ హక్కుల పరిరక్షణలో, భావ ప్రకటన స్వేచ్ఛకు దేశంలో ఆదర్శంగా ఉండేలా చూడాలి కానీ, ఇలాంటి పాశవిక దాడులతో కాదని ఆయన తెలిపారు. ఈ సంఘటనను తమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని, పోలీసులు సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

# ఎంపీ రఘునందన్‌కు మళ్లీ బెదిరింపు కాల్

హైదరాబాద్, జూన్ 29:

ఎంపీ రఘునందన్ రావుకు ఆదివారం మళ్లీ బెదిరింపులు వచ్చాయి. తమ బృందాలు హైదరాబాద్‌లో ఉన్నాయని, దమ్ముంటే కాపాడుకోవాలని దుండగులు సవాల్ చేశారు. దీనిపై రఘునందన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం యశోద హాస్పిటల్‌లో కాలికి ఆపరేషన్ చేయించుకుని రఘునందన్ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో 9489556347, 7365035440 నంబర్ల నుంచి తనకు నుంచి బెదిరింపులు వచ్చాయని ఆయన పోలీసులకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మావోయిస్టు కమిటీ ఆదేశాల మేరకు తనను చంపడానికి 5 బృందాలు రంగంలోకి దిగినట్లు వారు హెచ్చరించారని పేర్కొన్నారు. తమ సమాచారం దొరకదని, తాము ఇంటర్నెట్ కాల్స్ వాడుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని బెదిరించారని ఆయన వివరించారు. ఆపరేషన్ కగార్‌ను ఆపాలని డిమాండ్ చేశారని రఘునందన్ వెల్లడించారు. కాగా, ఇటీవల గుర్తుతెలియని వ్యక్తుల నుంచి పలుమార్లు రఘునందన్‌కు బెదిరింపులు వచ్చాయి.

# రండి.. తెలంగాణలో ఆవిష్కరించండి

- 'మేకిన్ ఇండియా' కాదు.. 'ఇన్వెంట్ ఇన్ తెలంగాణ' .. ఇదే మా నినాదం.. ప్రణాళికాబద్ధంగా అడుగులు
- ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ కేంద్రంగా జోన్లు
- జాతీయ సగటుకు 6 రెట్లు రాష్ట్ర సీఎంజీఆర్
- పరిశ్రమలు పోతున్నాయని కొందరు విషప్రచారం చేస్తున్నారు
- 3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం
- ఐఐటీఈఎక్స్ ముగింపు వేడుకల్లో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, జూన్ 29:** 'మేకిన్ ఇండియా' (భారత్‌లో తయారీ) కాదు.. 'ఇన్వెంట్ ఇన్ తెలంగాణ' (తెలంగాణలో ఆవిష్కరించండి) అన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ నినాదం, లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణను 'ఇన్నోవేషన్ హబ్'గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆదివారం హైటెక్స్‌లో తెలంగాణ చాంబర్స్ ఆఫ్ ఆప్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఎఫ్‌టీసీసీఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పో (ఐఐటీఈఎక్స్)- 2025' ముగింపు వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో తెలంగాణ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) కంపౌండ్ మంత్లీ గ్రోత్ రేటు(సీఎంజీఆర్) 2.9 శాతంగా ఉండగా, జాతీయ సగటు 0.52 శాతం మాత్రమేనన్నారు. జాతీయ సగటుతో పోలిస్తే తెలంగాణలో ఆరు రెట్లు అధికంగా నమోదైందన్నారు. 2024-25లో రాష్ట్ర పారిశామిక ఉత్పత్తులు, సేవల విలువ (జీఎస్‌వీఏ) రూ.2.77 లక్షల కోట్లకు చేరిందని, ఇంధన వినియోగంలో 15.6 శాతం, జీఎస్టీ వసూళ్లలో 9.8 శాతం, పేరోల్ ఎన్‌రోల్‌మెంట్స్‌లో 13.9 శాతం వృద్ధి రేటు నమోదైందని తెలిపారు. తెలంగాణ నుంచి పరిశ్రమలు తరలిపోతున్నాయంటూ కొందరూ విషప్రచారం చేస్తున్నారని శ్రీధర్ బాబు మండిపడ్డారు. 'ఏడాదిన్నర కాలంలోనే రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తెలంగాణకు తీసుకొచ్చాం. ఒక్క లైఫ్ సైన్సెస్ రంగంలోనే రూ.40 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. కొత్తగా 150 కొత్త ప్రాజెక్టులు మొదలయ్యాయి. 51 వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 1.5 లక్షల మందికి



ఉపాధి అవకాశాలు లభించాయ'ని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, లైఫ్ సైన్సెస్ సిటీ, గ్రీన్ ఇండస్ట్రియల్ కారిడార్లు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఓఆర్ఆర్ లోపల టెక్నాలజీ, సర్వీసెస్ జోన్, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య తయారీ జోన్, ఆర్ఆర్ఆర్ బయట వ్యవసాయ, గ్రామీణ ఇన్నోవేషన్ జోన్ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. తాము అయిదేళ్ల కోసం ప్రణాళికలు రూపొందించడం లేదని. రాబోయే తరాల కోసం ఆలోచిస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా అడుగులు వేస్తున్నాం. గత 18 నెలల్లో కొత్తగా 15 వేల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) ప్రారంభమయ్యాయన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఎంఎస్ఎంఈ పార్కులను అభివృద్ధి చేస్తున్నామని, వాటిలో మహిళలు, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఉత్తమ పారిశ్రామికవేత్తలకు మంత్రి పురస్కారాలు అందించారు. ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు సురేష్ కుమార్ సింఘాల్, సీనియర్ ఉపాధ్యక్షుడు ఆర్. రవికుమార్, ఉపాధ్యక్షుడు కేకే మహేశ్వరి, ఐఐటీఈఎక్స్ 2025 కన్వీనర్ విమలేష్ గుప్తా పాల్గొన్నారు.

## నదిలో స్నానానికి వెళ్లి
# యువకుడు మృతి
### సోమశిల విహారయాత్రలో విషాదం

నాగర్ కర్నూల్ జూన్, 28

నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల పర్యాటక ప్రాంతంలో విషాదం చోటుచేసుకుంది. ముగ్గురు స్నేహితులు కలిసి సోమశిలకు విహార యాత్రకు వెళ్ళి, అందులో ఒకరు దుర్మరణం పాల య్యారు. కృష్ణా నదిలో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయిన భరత్ అనే యువకుడు అపస్మారక స్థితిలోకి వెళ్లిపో యాడు. ఈ ఘటన ఆదివారం జరిగింది. వెంట ఉన్న స్నేహితులు తమ కారులో భరత్ ను కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భరత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101